GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 335 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం14.06.2025 | పేజీలు : 3

## తెలంగాణలో మరో ఐదు రోజులు భారీ వర్షాలు



**టీ మీడియా,జూన్ 13,హైదరాబాద్ :** రాష్ట్రంలో నైరుతి రుతు పవనాలు మళ్లీ చురుకుగా మారాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా వానలు దంచికొడుతున్న సంగతి తెలిసిందే. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో మరో నాలుగు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.ఈ నెల 14న నిర్మల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల్ జిల్లాల్లో అక్కడకక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 15న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో, 16, 17 తేదీల్లో ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో, 18న ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వర్షాలు కురిసే సమయంలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.

# ప్రతీ ప్రయాణం కన్నీటి గాథే



- ఒక్కొక్కరిది ఒక్కో మృత్యుఘోష
- కన్నీళ్లు తెప్పిస్తున్న విషాద గాథలు

**టి మీడియా, జూన్ 13, ఢిల్లీ బ్యూరో:** ఒక్క ప్రయాణం, వందలాది మంది ప్రయాణికులు, అందరి గమ్యస్థానం ఒక్కటే. ప్రతీ ప్రయాణం వెనక ఎన్నో కలలు, ఎన్నెన్నో ఆశలు, మరెన్నో ఆశయాలు, మరికొన్ని బాధ్యతలు. అన్నీ కన్నుమూసి తెరిచేలోపే మంటల్లో మసైపోయాయి. భర్తతో కొత్త జీవితం ప్రారంభించాలనుకున్న నవవధువు, లండన్‌లో కుటుంబంతో కలిసి జీవించాలనుకున్న వైద్యుడు, పర్యటన కోసం వెళ్తున్న తోబుట్టువులు, ఇలా ఒకరా ఇద్దరా వందలాది జీవితాలు ఆ ప్రయాణంలోనే ముగిసిపోయాయి. తమ గమ్యం లండన్ కాదు మృత్యువని చివరి నిమిషంలోనూ గ్రహించే సమయం కూడా వారికి లేకపోయింది. తమవారికి చివరి చూపు దక్కకుండా బూడిదైపోయిన ఒక్కొక్కరిదీ ఒక్కో కథ. కాలం రాసిన ఆ విషాదాంతంలో ప్రతీ కథా మనకు కంటతడి పెట్టిస్తున్నదే!

**తీరిన ఆశయం- పోయిన ప్రాణం**

తన కల నేరవేరిందని సంతోషపడే లోపే మృత్యువు కబళించిందీ ఆ యువతికి. నవీ ముంబయికి చెందిన మైథిలి పాటిల్ ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలో క్రూ మెంబర్?గా ఉన్నారు. తన ఉద్యోగం పట్ల ఆనందపడే లోపే ఆమె మరణించారు. దీంతో మైథిలి కుటుంబంలో విషాధ చాయలు అలుముకున్నాయి.నవీ ముంబయిలోని నవా గ్రామానికి చెందిన మైథిలి పాటిల్ (22)కి చిన్నప్పటి నుంచి ఎయిర్ బ్యూటీ క్వీన్ కావాలని కల. ఆ కల నిజమైంది కానీ విమాన ప్రమాదంతో ఆమె జీవితమే ముగిసింది. విమాన ప్రమాదంలో మరణంచిన ఎయిరిండియా సిబ్బందిలో ఆమె ఒకరు. బుధవారం మధ్యాహ్నం మైథిలి విధుల కోసం బయలుదేరిందని ఆమె బంధువు జితేంద్ర మాత్రే వాపోయారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతగా బాగోలేకపోయిన విమానయాన విద్యను పూర్తి చేసి ఎయిర్ ఇండియాలో ఎయిర్ బ్యూటీ క్వీన్ గా చేరిందని చెప్పారు.

**కొడుకును కలుద్దామని వెళ్లి! :** తాము అల్లారుముద్దుగా పెంచుకున్న కొడుకును కలిసేందుకు లండన్ బయలుదేరిన ఓ జంట విమాన ప్రమాదంలో ప్రాణాలు వదలడం అందర్నీ కలిచివేసింది. కొడుకును చూడకుండా మృత్యుఒడిలోకి వెళ్లిపోయారని బంధువులు వాపోతున్నారు. మహారాష్ట్రలోని సోలాపుర్ జిల్లాలోని సంగోలా తాలూకాకు చెందిన మహాదేవ్ తుకారాం పవార్, ఆశా మహాదేవ్ గుజరాత్ లో నివసిస్తున్నారు. వీరు రిటైర్డ్ ఉద్యోగులు. తమ కుమారుడిని చూసేందుకు లండన్ బయలుదేరి విమాన ప్రమాదంలో ఇద్దరూ దంపతులు మరణించారు.

**లండన్‌లో సెటిల్ అవుతుదామనుకుంటే :** రాజస్థాన్‌కు చెందిన ఓ వైద్యుడు తన ఫ్యామిలీతో కలిసి లండన్?లో స్థిరపడిపోవాలనుకున్నారు. ఈ క్రమంలో విమాన ప్రయాణ జ్ఞాపకాలను పదిలంగా ఉంచుకునేందుకు ఫ్లైట్ గాల్లోకి ఎగరగానే కుటుంబంతో కలిసి చిరునవ్వుతో సెల్ఫీ తీసుకున్నారు. అంతలోనే వారి కలలు అడియాశలయ్యాయి. వారు ప్రయాణిస్తున్న విమానం ప్రమాదానికి గురై వారంతా లోకాన్ని వీడారు.రాజస్థాన్‌కు చెందిన డాక్టర్ కోమి వ్యాస్, డాక్టర్ ప్రతీక్ జోషికి పదేళ్ల క్రితం వివాహమైంది. వీరిద్దరూ ఉదయ్ పుర్‌లోని ఓ ఆస్పత్రిలో వైద్యులుగా పనిచేస్తున్నారు. ఈ దంపతులకు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు సంతానం. జోషి ఇటీవలే లండన్ వెళ్లి తన కుటుంబాన్ని కూడా అక్కడికి తీసుకెళ్లేందుకు రెండ్రోజుల క్రితమే భారత్ కు వచ్చారు. ఎన్నో ఆశలతో కుటుంబమంతా కలిసి లండన్‌కు బయలుదేరగా, విమాన ప్రమాదం వారి ఆశలను చిదిమేసింది. దీంతో కుటుంబ సభ్యులంతా విమాన ప్రమాదం మృత్యుఒడిలోకి చేరారు.

**కొడుకును కలవడానికి బయలుదేరిన దంపతులు :** లండన్‌లో ఉన్న తమ కొడుకును కలవడానికి బయలుదేరిన తల్లీదండ్రులు విమాన ప్రమాదంలో మరణించారు. తమ బిడ్డను చూడకుండానే మృత్యుఒడికి చేరుకున్నారు. గుజరాత్?లోని బనస్కాంత జిల్లాకు చెందిన మేశ్ భాయ్ థక్కర్, అతని భార్య లాబుబెన్ థక్కర్ తమ కొడుకును చూడడానికి ఎయిరిండియా విమానంలో గురువారం బయలుదేరారు. అయితే ఫ్లైట్ యాక్సిడెంట్ లో దంపతులిద్దరూ మరణించారు.

**భర్తను మొదటిసారి కలిసేందుకు! :** వివాహం తర్వాత లండన్ లో ఉన్న తన భర్తను మొదటిసారి కలవడానికి బయలుదేరింది ఓ యువతి. అయితే ఆమెను భర్త వద్దకు చేరనివ్వలేదు విమాన ప్రమాదం. కాళ్లకు ఉన్న పారాణి కూడా ఆరకుండానే పైలోకానికి వెళ్లిందీ ఈ మహిళ.రాజస్థాన్?లోని బలోత్రా జిల్లాలోని ఖుష్బు కన్వర్ ఈ ఏడాది జనవరి 18న లండన్?లో పనిచేస్తున్న వైద్యుడు విపుల్ సింగ్ రాజ్ పురోహిత్ ను వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత ఖుష్బు తన అత్తమామల ఇంట్లో నివసిస్తోంది. వీసా సంబంధిత పత్రాలు పూర్తైన తర్వాత మొదటిసారిగా తన భర్తను కలవడానికి లండన్ బయలుదేరింది. తన తండ్రి మదన్ సింగ్, కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామం నుంచి అహ్మదాబాద్ విమానాశ్రయానికి వెళ్లింది. అయితే గురువారం జరిగిన విమాన ప్రమాదంలో భర్తను కలవకుండానే అనంతలోకాలకు వెళ్లిపోయింది.

**పుట్టిన రోజును సెలబ్రేట్ చేసుకుందామని! :**

యూపీలోని ఆగ్రాకు చెందిన ఓ వ్యక్తి తన భార్య 50 వ పుట్టినరోజును లండన్?లో జరుపుకోవాలని ప్లాన్ చేశాడు. తన భార్యను తీసుకుని లండన్ టూర్?కు బయలుదేరాడు. అయితే గుజరాత్?లో జరిగిన విమాన ప్రమాదంలో భార్యతో సహా ప్రాణాలు వదిలాడు. బర్త్ డే వేడుకల చేసుకుందామని వెళ్తే ఆఖరికి ప్రాణాలే పోయాయి.

**సొంతింటి కల తీరకుండానే! :** కేరళకు చెందిన రంజిత అనే నర్సు సొంతింటి నిర్మాణం కోసం విదేశాల్లో పనిచేస్తున్నారు. ప్రభుత్వ నర్సుగా ఉన్న ఆమె కొన్నాళ్ల సెలవు పెట్టి లండన్?కు ఉద్యోగం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవలే సెలవులకు సంబంధించిన పేపర్ల కోసం కేరళ వచ్చిన ఆమె మళ్లీ లండన్?కు బయలుదేరారు. అంతలోనే విమాన ప్రమాదంలో మరణించారు.

**ఆఖరి కాల్ చేసిన నో లిఫ్ట్! :** హరియాణాలోని కురుక్షేత్రకు చెందిన ఓ మహిళ తన కూతుర్ని కలుద్దామనుకుని బయలుదేరి విమాన ప్రమాదంలో మరణించింది. కుటుంబ సభ్యులకు విమానం ఎక్కిన తర్వాత గ్రూప్ వీడియో కాల్ చేసిన ఎవరూ లిఫ్ట్ చేయలేదు. దీంతో తమ సోదరి ఆఖరి కాల్?ను లిఫ్ట్ చేయలేకపోయామని మృతురాలు అంజు శర్మ సోదరి వాపోయారు.

**తల్లి చూడడానికి వచ్చి మృత్యుఒడిలోకి! :** భారత సంతతికి చెందిన ఓ బ్రిటన్ పౌరుడు ముంబయిలో అనారోగ్యంతో బాధపడుతున్న తన తల్లిని చూడడానికి కుటుంబంతో కలిసి వచ్చాడు. అయితే తిరుగు ప్రయాణంలో తన భార్య, ఇద్దరు పిల్లలతో సహా అతడు మృత్యుఒడికి చేరుకున్నాడు. తన తల్లిని చివరిసారిగా చూసి అనంతలోకాలకు వెళ్లిపోయాడు జావేద్ ఆలీ.

## విమాన ప్రమాదస్థలిని పరిశీలించిన మోదీ

- సహాయకేంద్రాలు ఏర్పాటు

**టీ మీడియా,జూన్ 13,అహ్మదాబాద్ :** గుజరాత్? అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం ప్రమాదానికి గురైన ప్రదేశాన్ని ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించారు. విమానం కూలిన ప్రదేశానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి వెళ్లారు మోదీ. విమాన ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. అయితే ప్రధాని వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు.



**సహాయక కేంద్రాలు ఏర్పాటు**

ప్రమాదానికి గురైన విమానంలోని ప్రయాణికుల కుటుంబాల కోసం ఎయిరిండియా ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు సోషల్? మీడియాలో ప్రకటించింది. అహ్మదాబాద్, ముంబయి, దిల్లీ, గాట్విక్ విమానాశ్రయాలలో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. మృతుల కుటుంబ సభ్యులు సభ్యుల అహ్మదాబాద్‌కు సకాలంలో చేరుకోవడానికి కేంద్రాల సహాయాన్ని తీసుకోవచ్చని చెప్పింది. సహాయం కోసం భారత్?లో ఉన్న వారు: 1800 5691 444, బయట దేశాల ఉన్నవారు : 091 8062779200 హాట్‌లైన్ నంబర్లను సంప్రదించాలని కోరింది.

**ప్రమాదస్థలికి ఎయిరిండియా ఎండీ, సీఈఓ**

ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి శుక్రవారం ఉదయం వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. సివిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలానికి ఫోరెనిక్స్ బృందాలు చేరుకున్నాయి.

**అంబానీ విచారం**

విమాన ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ దంపతులు సానుభూతి తెలిపారు. ఈ విషయాన్ని తెలుపుతూ రిలయన్స్ ప్రకటన విడుదల చేసింది. "విమాన ప్రమాదంలో జరిగిన ప్రాణనష్టం చూసి మాతో పాటు రిలయన్స్ కుటుంబం అంతా ఆవేదనకు గురైంది. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలియజేస్తున్నా. సహాయక చర్యలకు రిలయన్స్ మద్దతు ఇస్తుంది. సాధ్యమైనంత వరకు అన్నివిధాలా సాయం చేయడానికి సిద్ధంగా ఉంది" అని ముకేశ్ దంపతులు వెల్లడించారు.అహ్మదాబాద్ నుంచి లండన్‌కు టేకాఫ్ అయిన ఎయిరిండియా కొన్ని నిమిషాలకే ఎయిర్‌పోర్టు సమీపంలోని మేఘనీనగర్‌లో గురువారం మధ్యాహ్నం కూలిపోయింది. ఈ ఘటనలో 229 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది చనిపోయారు. వైద్య కళాశాల సముదాయంపై విమానం కూలటంతో మరో 24 మంది మృతి చెందారు.

## ఎయిర్ ఇండియా ఫ్లైట్ బ్లాక్ బాక్సు లభ్యం

### - ప్రమాద కారణాలు తెలిసే అవకాశం

**టి మీడియా, జూన్ 13, అహ్మదాబాద్:** గుజరాత్ లోని అహ్మదాబాద్‌లో కుప్పకూలిన ఎయిర్ ఇండియా విమానానికి సంబంధించిన అత్యంత కీలకమైన బ్లాక్ బాక్సు లభ్యం అయ్యింది. ప్రమాదం జరిగిన 27 గంటల తరువాత ఈ బ్లాక్ బాక్స్‌ను ఓ భవనం పైకప్పు పై గుర్తించినట్లు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) తెలిపింది. విమాన ప్రమాద ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 40 మంది, సిబ్బంది పౌరవిమానయాన శాఖ బృందాలతో కలిసి పనిచేస్తున్నట్లు ఏఏఐబీ వెల్లడించింది.

**దర్యాప్తులో కీలకం**

అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి సంబంధించిన దర్యాప్తులో ఈ బ్లాక్ బాక్స్ అత్యంత కీలకం. అందుకే ఇది దొరికిన వెంటనే విమాన ప్రమాద దర్యాప్తు బృందం ఈ బ్లాక్? బాక్స్ విశ్లేషణను ప్రారంభించింది.

గురువారం గుజరాత్ లోని అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది సేపటికే ఓ మెడికల్ కాలేజ్ హాస్టల్‌పై కుప్పకూలిపోయింది. దీనితో విమానంలోని ప్రయాణికుల్లో ఒకరు తప్ప అందరూ మరణించారు. మరోవైపు మెడికల్ కాలేజ్‌కు చెందిన కొందరు వైద్య విద్యార్థులు సహా ఇతరులు ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈ ప్రమాదానికి గల కారణాలు ఇప్పటి వరకు తెలియరాలేదు. విమానంలో ఉండే బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని విశ్లేషిస్తేనే, ఈ ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు వీలుంటుంది.




**బ్లాక్ బాక్స్ అంటే ఏమిటి?**

ప్రతి కమర్షియల్ విమానంలో 2 బాక్స్‌లు ఉంటాయి. అందులో ఒకటి విమానం డేటాను రికార్డ్ చేస్తుంది. మరొకటి కాక్‌పిట్ వాయిస్‌ను రికార్డ్ చేస్తుంది. విమానాలకు ఏదైనా ప్రమాదం లేదా ముప్పు వాటిల్లినప్పుడు, అత్యవసర పరిస్థితిని తెలియజేస్తూ సహాయం కోసం 'మేడే మేడే' అంటూ సమీపంలోని ఏటీసీకి పైలట్ సందేశాన్ని పంపుతారు. ఈ సందేశంతోపాటు పైలట్ - కోపైలట్‌ల మాటలన్నీ డిజిటల్ ఫ్లైట్ డేటా రికార్డర్ (డీఎఫ్‌డీఆర్)లో రికార్డ్ అవుతాయి. ఈ డీఎఫ్‌డీఆర్‌నే సింపుల్‌గా బ్లాక్‌బాక్స్ అని వ్యవహరిస్తారు.

**మేడే కాల్ వచ్చాక ఏటీసీ ఏం చేస్తుంది**

అత్యవసరంగా విమాన ఇంజిన్ పనిచేయనప్పుడు, విమానం మంటల్లో చిక్కుకున్న సమయంలో, గాలిలో ఏదైనా పక్షిలాంటిది ఢీకొన్న సమయంలో, హైజాక్ సమయంలో కూడా మేడే కాల్‌ను పైలట్లు ఏటీసీకి పంపుతారు. మేడే మెసేజ్ అందిన వెంటనే ఏటీసీ స్పందిస్తుంది. విమానానికి ఏదో అత్యవసర పరిస్థితి వచ్చిందని అర్థం చేసుకొని ఎయిర్ పోర్టు రన్ వేను క్లియర్ చేస్తుంది. సమీపంలోని అంబులెన్స్ సర్వీసులు, అగ్నిమాపక దళాలను అప్రమత్తం చేస్తుంది.

## రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువల పెంపు

- అపార్ట్‌మెంట్స్‌పై 30శాతం,
- ఓపెన్ ప్లాట్లపై వందశాతం



**టి మీడియా, జూన్ 13, హైదరాబాద్ బ్యూరో:** రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్యలోని స్థిరాస్తి లావాదేవీలపై రిజిస్ట్రేషన్ మార్కెట్ ధరలను పెంచాలని యోచిస్తోంది. అపార్ట్‌మెంట్స్?పై 30శాతం, ఓపెన్ ప్లాట్లపై వంద శాతం, అంతకంటే ఎక్కువ పెంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మార్కెట్ విలువల మార్గదర్శక నియమావలి ప్రకారం ముందుకు వెళ్లే యోచనలో ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.హైదరాబాద్ నగరం, జిల్లాలు మినహా రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువలు పెంచే యోచనలో రాష్ట్ర సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. పేదలపై భారం పడకుండా స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం పెంచుకోవాలనే కోణంలో ప్రభుత్వం యోచిస్తోంది. స్థిరాస్తి వ్యాపార లావాదేవీలు ఆశించిన మేరకు లేక స్తబ్దుగా ఉండడంతో రిజిస్ట్రేషన్ శాఖ నుంచి నిర్దేశించిన లక్ష్యం మేరకు ఆదాయం రాలేదన్న వాదన వినిపిస్తోంది. 2024-25 ఆర్థిక ఏడాదిలో 18వేల500 కోట్లను లక్ష్యంగా పెట్టుకోగా 14,300 కోట్ల రూపాయలు మాత్రమే ఆదాయం వచ్చింది. ఐతే, వాస్తవానికి మార్కెట్ విలువల మార్గదర్శకాల ప్రకారం ఏటా మే, జూన్ నెలలో రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువలను సవరించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇదే కోవలో ఓఆర్ఆర్,ట్రిపుల్ ఆర్ మధ్య పలు పరిశ్రమలు, క్లస్టర్లు ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వ ప్రకటనతో స్థిరాస్తి వ్యాపారం ఊపందుకుంది. ఒక్కసారిగా ఓపెన్ మార్కెట్ ధరలు పెరిగాయి. కానీ, రిజిస్ట్రేషన్ మార్కెట్

మిగతా 3లో..

## 16న విచారణకు రావాలి

- కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు



**టి మీడియా, జూన్ 13, హైదరాబాద్ బ్యూరో:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ-కేసులో 16న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఫార్ములా ఈ కేసులో రెండోసారి కేటీఆర్‌ను విచారించనుంది ఏసీబీ.ఫార్ములా ఈ- కేసులో గత నెల 28న విచారణకు హాజరు కావాలని మే 26న కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే, నెలాఖరులో అమెరికా, యూకే పర్యటన షెడ్యూల్ ఇప్పటికే ఖరారైనందున తిరిగి వచ్చిన తరువాత హాజరవుతానని, చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తానని కేటీఆర్ తెలిపారు. ఈ కేసులో గతంలోనే కేటీఆర్ సహా అప్పటి మున్సిపల్ శాఖ కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఏసీబీ విచారించింది. మరోవైపు ఈడీ సైతం ఈ వ్యవహారంలో దర్యాప్తు చేస్తోంది.సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్ : ఏసీబీ నోటీసులపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఫార్ములా ఈ కేసులో ఈనెల16న ఏసీబీ విచారణకు సహకరిస్తానని, బాధ్యత గల పౌరుడిగా విచారణకు హాజరవుతానని తెలిపారు. పాలన చేతకాక ప్రజల దృష్టి మళ్లించే యత్నమని విమర్శించారు. ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్‌రెడ్డిను కూడా ఏసీబీ విచారిస్తోందని గుర్తు చేశారు. ఇద్దరం ఏసీబీ విచారణ ఎదుర్కొంటున్నామని, లై డిటెక్టర్ పరీక్షలకు తాను సిద్ధమని, మీరు సిద్ధమా? అని సవాల్ విసిరారు.జనవరిలో కేటీఆర్‌ను విచారించిన ఏసీబీ : కారు

మిగతా 3లో..

# మార్కెట్లు నిరుపయోగం

- కోట్ల రూపాయల వృధా
- రహదారులపైనే క్రయవిక్రయాలు









**టీమీడియా, జూన్ 13, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రజల అవసరాల కొరకు నిర్మించిన చేపల మార్కెట్, కూరగాయల మార్కెట్, సమీకృత గురజాల మార్కెట్ మూడు నిరుపయోగంగా ఉన్నాయి. రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన కూరగాయల, చేపల తదితర మార్కెట్లు నిరుపయోగంగా మారాయి. రూ.కోట్లు రూపాయలతో నిర్మించిన వీటి లక్ష్యం నీరు గారడంతో కూరగాయల విక్రయాలు ప్రధాన రహదారులపైనే సాగుతున్నాయి. పట్టణంలోని కమాన్ చౌరస్తాలో చేపల మార్కెట్ను ఏర్పాటు చేశారు. సుమారు రూ.25 లక్షలు వెచ్చించి తాళ్ల చెరువు వాగుపై భవనం నిర్మించారు. కొంత కాలం పాటు ఇక్కడ విక్రయాలు జరిగాయి. నిర్వహణ లేకపోవడంతో మూతబడింది. పాత పట్టణం వాసులకు అనువుగా ఉంటుందని గాంధీచౌక్ ప్రాంతం కందకం వద్ద సుమారు రూ.కోటితో కూరగాయల మార్కెట్ను నిర్మించారు. 25 మంది వ్యాపారులకు సరిపడేలా ఏర్పాట్లు చేశారు. ప్రారంభంలో కొంత కాలం పాటు ఇక్కడ విక్రయాలు జరిగాయి. అనంతరం నిర్వహణ లేకపోయింది. పట్టణంలో సుమారు రెండు మంది వరకు వ్యాపారు లుంటారు. వీరందరికీ ఇక్కడ వ్యాపారం చేసుకోవడానికి వీలు ఉండదని భావించి వదిలేశారు. ఈ మార్కెట్ కూడా ప్రస్తుతం నిరుపయోగంగా మారింది.పట్టణంలోని కందకం వద్ద రూ.ఐదు కోట్లతో కూరగాయల మార్కెట్ నిర్మాణం చేపట్టారు. కొంత మేర పనులు జరిగాయి. సుమారు రూ.1.5 కోట్లు ఖర్చు చేశామని అధికారులు పేర్కొంటున్నారు. నిర్మాణాలకు ఎలాంటి నిధులు రాక పోవడంతో పనులను నిలిపి వేశారు. నేడు అది ఆ సాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారింది. రైతులు పండించిన కూరగాయలను దళారులు ప్రమేయం లేకుండా అమ్ముకుంటే అటు పండించిన రైతులకు, ఇటు వినియోగదారులకు ప్రయోజనముంటుందని రైతుబజారు ఏర్పాటు చేశారు. నిర్వహణ లేకపోవడంతో మూత పడింది.మర్రికుంటలో ఇటీవల రోడ్డు సైడ్ వే కూరగాయల మార్కెట్టును ప్రారంభించి వదిలేశారు. కూరగాయలు విక్రయించేందుకు చర్యలు తీసుకోవడం లేదు.

కమాన్ చౌరస్తాలోనే చేపల మార్కెట్కు ఎదురుగా తాళ్ల చెరువు వాగుపైనే సుమారు రూ.75 లక్షలు వెచ్చించి కూరగాయల మార్కెట్ భవనం నిర్మించారు. విక్రయాలకు అనుగుణంగా వసతులు లేకపోవడం, దుకాణాలు ఏర్పాటు చేయక పోవడంతో కూరగాయల వ్యాపారానికి ఎవరూ ముందుకు రాలేదు. దీంతో నిరుపయోగంగా మారింది.పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద సుమారు రూ.19 కోట్లతో సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తయ్యింది. ఇటీవల మార్కెటింగ్ అధికారులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, ఇతరులకు దుకాణాల కేటాయింపునకు సంబంధించి నంబర్లు కేటాయించారు. ఇక్కడ కూరగాయలతో పాటు, మాంసం, చేపలు విక్రయించే వీలుందని అధికారులు చెబుతున్నారు. ఇది ప్రారంభానికి నోచుకోలేదు.

### అధునాతన హంగులతో సమీకృత మార్కెట్

జిల్లా కేంద్రంలో అధునాతన హంగులతో సమీకృత మార్కెట్ భవనం నిర్మించారు. కూరగాయలు, మాంసాహారం, పండ్లు వంటివన్నీ విక్రయించేలా, వినియోగదారులకు అన్నీ ఒకేచోట లభించేలా దీన్ని నిర్మించారు. గత పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా భవనాన్ని ప్రారంభించారు. అధికారులు, పాలకులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపకపోవడంతో ఇది నిరుపయోగంగానే ఉంది.

### వనపర్తిలో అధునాతన

వసతులతో సమీకృత మార్కెట్ భవనం రూపుదిద్దుకుంది. జిల్లాలోని ఐదు పురపాలక సంఘాల్లో వనపర్తిలో మాత్రమే సమీకృత మార్కెట్ను పూర్తిస్థాయిలో నిర్మించి ప్రారంభించారు. మిగిలిన పురపాలక సంఘాల్లో చేపట్టిన మార్కెట్ల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగు తున్నాయి. వనపర్తి పట్టణంలోని నూతన బస్టాండు సమీపంలో పాత వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో దీన్ని ఏర్పాటు చేశారు. ఇందులో 80 దుకాణాలతో పాటు మెడికల్ షాపు, బంక్వెట్ హాల్, బ్యాంకు, సూపర్మార్కెట్ వంటి వాటితో ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. వనపర్తి కమాన్ చౌరస్తాలో కూరగాయలు, చేపల మార్కెట్ ఉన్నా వినియోగించడం లేదు. ఇటీవల గాంధీచౌక్ కందకం వద్ద మరో కూరగాయల మార్కెట్ షెడ్డు ఏర్పాటు చేశారు. దీన్ని కూడా వదిలేయడంతో నిరుపయోగంగా మారింది. గత ప్రభుత్వంలో మిగిలి పోయిన పనులు చేసి వ్యాపారులకు వ్యాపారం చేసుకోవడానికి అనువుగా మార్కెట్ లు ఉంటాయని అనుకుంటే ప్రభుత్వం మారినా పనులు పూర్తయిన కూడా మార్కెట్ లో వ్యాపారం చేసుకోవడానికి లేకుండా పోయిందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నాలుగు పోలీస్ స్టేషన్ లు ప్రారంభోత్సవం




**టీ మీడియా,జూన్ 13, పెద్దపల్లి :**రామగుండం పోలీస్ కమీషనరేట్ లో నూతనంగా ఏర్పడిన నాలుగు పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు మంజూరైన పోలీస్ స్టేషన్ లను రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు,రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ , బాను ప్రసాద్ రావు లు, రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా,పెద్దపల్లి కలెక్టర్ శ్రీ కోయ హర్ష,పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్ లు తదితరులతో కలిసి నూతనంగా మంజూరైన ఎలిగేడు పోలీస్ స్టేషన్,పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్,ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ లను ప్రారంభించారు.నూతన పోలీస్ స్టేషన్ ల ఏర్పాటుకు మంత్రి,స్థానిక ఎమ్మెల్యే చేసిన ప్రయత్నం,కృషి ఫలితంగా ఒక రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోనే నాలుగు పోలీస్ స్టేషన్లను మంజూరు కావడం జరిగిందని ఇది గొప్ప విషయం అన్నారు.నూతనంగా ఏర్పడిన పోలీస్ స్టేషన్ లో అధికారులకు సిబ్బంది అనుభవం కలిగిన వారిని ఇవ్వడం జరిగింది.అదే విధంగా వారికి క్రైమ్ పై, రిసెప్షన్ డ్యూటీస్ లపై సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది.నూతన పోలీస్ స్టేషన్ ల ద్వారా ప్రజలకు మరింత అందుబాటులో ఉంటూ సమస్యలు మరింత తొందరగా పరిష్కారమయ్యే అవకాశం ఏర్పడింది.ప్రజలకు నమ్మకం భరోసా కలిగే విధంగా విధులు నిర్వహిస్తామని సీపీ తెలిపారు.

## మహేష్ కుమార్ ని కలిసిన మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి

**టి మీడియా, జూన్ 13, పెద్దపల్లి బ్యూరో :**హైదరాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలు, పార్టీ శ్రేయోభివృద్ధి తదితర అంశాలపై సానుకూలంగా చర్చించారు.

## శుక్రవారం "డ్రై డే - ఫ్రై డే కార్యక్రమం



**టీ మీడియా,జూన్ 13,గోదావరిఖని** :వర్షాకాలంలో అంటువ్యాదులు ప్రబలకుండా నగర పాలక సంస్థ చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలని డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి అన్నారు.వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం డ్రై డే %-% ఫ్రై డే కార్యక్రమం అన్ని వార్డుల్లో నిర్వహించగా లక్ష్మీ పురంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ... నగర పాలక సంస్థ ద్వారా దోమల నిర్మూలన కొరకు,నీరు నిలిచిపోకుండా చూడడం,నిలువ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేయడం,ఫాగింగ్ తదితర కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.ప్రజలు కూడా దోమల లార్వ పెరగకుండా తమ ఇంటి పరిసరాలు,ఎయిర్ కూలర్లు,పాత టైర్లు,పూల కుండీలు,కొబ్బరి చిప్పలు మొదలైన వాటిలో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు.ఈ సందర్భంగా కాలువల్లో పూడిక తొలగింపు పనులు,ఎయిర్ కూలర్లు,డ్రమ్ముల్లో నిలువ ఉన్న నీటిని మున్సిపల్ సిబ్బంది తొలగించారు.ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కుమార స్వామి,కిరణ్,ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్,మెప్మా సి ఓ ప్రియ దర్శిని,ఆర్ పి లు,స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం



**టీ మీడియా,జూన్ 13,గోదావరిఖని** :అంగన్వాడి కేంద్రాల్లో కూడా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పిల్లలకు నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని,పిల్లల బోధన,పోషణ పరంగా ఎంతో ముందంజలో ఉందని అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి,అంగన్వాడి టీచర్ వెంకటలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఎన్టిపిసి 23వ డివిజన్ ఆటోనగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అక్షరాభ్యాసం,అన్న ప్రసన్న కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలకు పోషకాహారం పంపిణీ చేశారు.తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ లక్ష్మి,టీచర్స్ వెంకటలక్ష్మి,సుధారాణి, అమృత,రమాదేవి, పుష్పలత,శంకరమ్మ, సరిత,భూలక్ష్మి,ఆర్పీలు పద్మావతి,హేమలత,సుజాత అంగన్వాడి హెల్పర్స్, ఎన్టిపిసి టౌన్ ప్రెసిడెంట్ పంజా శంకరమ్మ,సంఘ సభ్యులు పేరెంట్స్ పాల్గొన్నారు.

## కళ జాతర ను నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్



**టీ మీడియా, జూన్ 13, మేడ్చల్** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ , గండి మైసమ్మ చౌరస్తా వద్ద కళా జాతర ప్రోగ్రాంను నిర్వహించినారు, ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారుల బృందం , తడి చెత్త పొడి చెత్త పైన అవగాహన కార్యక్రమం, పాటల రూపంలో వినిపించినారు, అదేవిధంగా ప్లాస్టిక్ బ్యాన్, పరిసరాల పరిశుభ్రత మొదలగు వాటిపైన పాటల రూపంలో కళాకారులు అందరికీ వివరించినారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ సురేందర్ నాయక్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్ , వార్డ్ ఆఫీసర్లు మెప్మా మహిళ గ్రూప్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## స్కూల్ ప్రారంభోత్చవ ఆహ్వానంలో అధికారపార్టీ ఆధిపత్యం

- వాసిరెడ్డి సీతారామయ్య ఆరోపణ



**టీ మీడియా,జూన్ 13, గోదావరిఖని** :సింగరేణి సంస్థ సిబిఎస్ఇ స్కూల్ ప్రారంభోత్చవ ఆహ్వానంలో అధికారపార్టీ ఆధిపత్యం,సింగరేణి సి అండ్ ఎండీ,యూనియన్ నాయకులకు అవమానం జరిగిందని,సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఆరోపించారు.శుక్రవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సింగరేణి కార్మికుల పిల్లలకు చదువుల విషయంలో తలెత్తున్న ఇబ్బందులను ఏఐటియుసి గుర్తింపు సంఘంగా గుర్తించి, సింగరేణిలో సిబిఎస్ఇ స్కూళ్లు ఏర్పాటు చేయాలని సి అండ్ ఎండీ బలరాంతో చర్చించడం జరిగిందని ఈ మేరకు మొదటగా గోదావరిఖనిలో, తర్వాత బెల్లంపల్లి రీజియన్ శ్రీరాంపూర్ లో ఒక సిబిఎస్ఇ స్కూల్ ఏర్పాటుకు అంకరీకరించి నేడు 8వ.కాలనీలో సిబిఎస్ఇ స్కూల్ ప్రారంభోత్సవం చేసుకుంటుందని,కానీ సొమ్ము సింగరేణిది,పెత్తనం ప్రభుత్వానిది అన్నట్లుగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు.సింగరేణి అధికారులు తమ పదవులను కాపాడుకోవడానికి, అధికార పార్టీకి సింగరేణిని తాకట్టు పెట్టడం మానుకోవాలనీ,ఇది ఇలాగే కొనసాగితే కార్మికుల నుండి తిరుగుబాటు తప్పదని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం,శ్రీరాంపూర్ బ్రాంచి కార్యదర్శి బాజీసైదా,ఆర్జీ టూ బ్రాంచి కార్యదర్శి జీగురు రవిందర్, నాయకులు రంగు శ్రీను, కారంపూడి వెంకన్న, బలుసు రవి,దాసరి శ్రీనివాస్,ఆకునూరి శంకరయ్య,చెప్యాల మహేందర్ రావు,పడాల కనకరాజు,ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ గౌస్,ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్టు ఆధ్వర్యంలో 11 ఏళ్లుగా ఉచిత శిక్షణ

- ఫౌండర్ అండ్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి



**టీ మీడియా, జూన్ 13, మేడ్చల్:**వేసవి కాలం సెలవుల్లో భాగంగా విద్యార్థుల యొక్క సమయం వృధా కాకుండా వారిలో నైపుణ్యాన్ని పెంచేందుకు ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతి ఏటా వేసవి కాలం ఉచిత శిక్షణ శిబిరాలను నిర్వహిస్తుంది. ఈ ఏటా గాజులరామారంలోని ఎస్పిఆర్ గ్లోబల్ స్కూల్ 11వ సంవత్సరం ఉచిత శిక్షణ శిబిరానికి వేదిక అయింది. ఇందులో భాగంగా విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, అబాకస్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, చేతి వ్రాత, కంప్యూటర్, కర్ర సాములపై 120 మంది విద్యార్థులకు ఎస్పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ కోర్సులపై నైపుణ్యం కలిగిన వారిచే ప్రతిరోజు ఉచితంగా శిక్షణనిస్తూ విద్యార్థులకు చదువుతోపాటు ఇతర నైపుణ్యాన్ని పెంపొందిస్తున్నరూ.గాజుల రామారం ఎస్పీ ఆర్ గ్లోబల్ స్కూల్లో ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 1న వివిధ కోర్సులపై ప్రతీ యేట మాదిరిగానే ఈ సంవత్సరం ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహించారు.

## లోక్ అదాలత్ ద్వార సత్వర న్యాయం

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**టీ మీడియా, జూన్ 13, వనపర్తి బ్యూరో :** ఈ నెల 14వ తేదీన జరుగు "జాతీయ మెగా లోక్ అదాలత్"ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి ఎస్పీ కోరారు.కొట్టుకుంటే ఒకరే గెలుస్తారు, రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారు.వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి. ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే అప్పుడే సమసిపోతాయని, జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులు కక్షిదారులకు రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ 14వ తారీఖు వరకు వనపర్తి జిల్లా కోర్టులలో "నేషనల్ లోక్ అదాలత్" సందర్భంగా కక్షిదారులకు పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహబంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ అన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదుదారుడు మరియు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్ ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లావ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశమని, సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

## ఫిట్నెస్ తనిఖీలు సమగ్రంగా నిర్వహించాలి



**టీ మీడియా, జూన్ 13, వనపర్తి బ్యూరో :**వనపర్తి జిల్లా పరిధిలోని అన్ని పాఠశాల బస్సులకు సంబంధించి ఫిట్నెస్ తనిఖీలు సమగ్రంగా నిర్వహించాలి అని ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలోవనపర్తి జిల్లా రోడ్డు రవాణా అధికారి మానస ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగాఎన్ఎస్యుఐ నాయకులు మాట్లాడుతూ వాహనాలలో ఉండాల్సిన భద్రతా పరికరాలు %-% ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్టింగ్విషర్, ఎమర్జెన్సీ ఎగ్జిట్, విండో గిల్లులు వంటి వాటి లభ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి అని కోరారు.బస్సులను నడుపుతున్న డ్రైవర్లు, సహాయకులు సంబంధిత అర్హతలు కలిగి ఉన్నారా అనే అంశాన్ని కచ్చితంగా పరిశీలించాలి. తెలంగాణ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ నిబంధనలను అమలు చేసేలా కృషి చేయాలి అని మనవి చేశారు .డ్రైవింగ్ అనుభవం, వయస్సు,డ్రైవర్కు పోలీస్ వెరిఫికేషన్, మానసిక ఆరోగ్య ధృవీకరణ, ఇతర అంశాలను పాఠశాల యాజమాన్యాలు అన్ని నిబంధనలు పాటిస్తున్నాయా అనే విషయంపై ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ( ఆర్టిఏ) మెంబర్ జాంగిర్, ఎన్ఎస్యుఐ నాయకులు శ్రీకాంత్, గంధం కుమార సంగక్కర, ఎంజి నబీల్, అనీల్, శివ పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే పాఠశాలలు బలోపేతం



**టీ మీడియా, జూన్ 13, వనపర్తి బ్యూరో :** ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పెబ్బేరు మండలంలోని యాపర్ల గ్రామంలో ఏరువాక పున్నామి సందర్భంగా జాతర జరుగుతున్న ఉత్సవాలు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాపర్ల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల చదువుల కోసం ప్రభుత్వం ఎన్నో చక్కని సౌకర్యాలు ఉచిత పుస్తకాలు దుస్తులు భోజనం అందిస్తోందని తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని ఆయన కోరారు.ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే అన్ని విధాల ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. యాపర్లలో దాతల సహకారంతో పాఠశాల వసతులు సమకూర్చుకోవడం అభినందనీయం అని అన్నారు.ఈనాటి కార్యక్రమంలో జడ్పీ హై స్కూల్ హెచ్ ఎం పలుస శంకర్ గౌడ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు నరసింహ రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులు ఉషేన్, భాగ్యలక్ష్మి, గ్రామ నాయకులు రాంరెడ్డి, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు స్వరజ్జం బాబు రెడ్డి, భీముడు, శ్యాం, దామోదర్, ఉపాధ్యాయులు మొహినొద్దీన్ వెంకటేశ్వర్లు బాలమ్మ ఈశ్వర్ రెడ్డి శ్రీధర్ మురళీ కృష్ణ, ఇందిరమ్మ, రమేష్, ఆంజనేయులు, శివాని, అనుష, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాల లోని ప్రవేశాలు

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**టీ మీడియా, జూన్ 13, మేడ్చల్:**కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట( శామీర్ పేట) కాలేజి 2025-26 సంవత్సరానికి గాను ప్రవేశాలకు సంబంధించిన కరపత్రం, గోడ పత్రికను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా విద్య దేశాభివృద్ధికి తోడ్పాటు నందిస్తుందని, మహిళా విద్యతో ఆ కుటుంబమే కాదు, ఆ ప్రాంతం, రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళలు సాంఘిక సంక్షేమ హాస్టలలోని ప్రవేశాలను సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తును రూపొందించుకోవాలన్నారు.అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ మాట్లాడుతూ మా కళాశాలలో బిఎస్సీ- (బిజెడ్సీ, ఎంజెడ్సీ, ఎం.ఎస్.డి.ఎస్, ఎం.ఎస్.సీ.ఎస్, ఏఐఎంఎల్), బి.కాం (కంప్యూటర్స్, బిఏ) కోర్సులలో సీట్లు కలవని, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు ఈ కోర్సులకు అర్హులు. ఈనెల 23/06/2025 లోపు అభ్యర్థులు పదవ తరగతి మార్కుల మెమో, ఇంటర్ మార్కులు మెమో, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్ ( వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల వారు - రెండు లక్షల రూపాయలు, గ్రామీణ ప్రాంతాల వారు లక్షా యాభై వేల రూపాయలకు మించకుండా), ఆధార్ కార్డు, ఇంటర్ టీసీ, ఎనిమిది పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కళాశాల శామీర్ పేటలోని సిద్దిపేట్ హైవే ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్ ఎదురుగా కలదు. కావున విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని, మరింత సమాచారం కోసం 9640373202, 8309042565, 9666762726, 6301211683 నంబర్లను సంప్రదించగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చేతన, అడ్మిషన్స్ కోఆర్డినేటర్ డాక్టర్ స్రవంతి కలిశారు.

## మనబడి లో కోలన్ హన్మంత్ రెడ్డి



**టీ మీడియా, జూన్ 13, మేడ్చల్ :**మనబడి కార్యక్రమనీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మంగా తీసుకొని తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటి సారి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ యొక్క చక్కటి కార్యక్రమం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు 127 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.శివ కుమార్ ఆధ్వర్యంలో గురుమూర్తి నగర్ పాఠశాలలో నిర్వహించారు.అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను స్టూడెంట్స్ కూర్చోడానికి కార్పేట్ స్థాయి బెంచులు, ప్రైవేట్ పాఠశాల ఏ మాత్రం తక్కువ కాకుండా అన్ని మౌలిక సదుపాయాలు ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అందుబాటులోకి చేరడం జరిగింది .అదే విధంగా పాఠశాల కరస్పాండెంట్ చంద్రయ్య, నాగ వాణి ,రాఘవేంద్ర రెడ్డి పాఠశాల లో చదువుతున విద్యార్థులుకు త్రాగు నీటి గురించి మినరల్ వాటర్ ప్లాంట, బోర్ వెల్ మరియు స్కూల్ షెడ్ గురించి మరియు పొద్దునే స్కూల్ ప్రేయర్ గురించి మైక్ సెట్ ఈ మౌలిక సదుపాయాలు గురించి కోలన్ హనుమంత్ రెడ్డి గారికి కరస్పాండెంట్ కీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది తక్షణమే స్పందించి వల కోరిక మేరకు సంబంధించిన అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత తొందరలో తక్షణమే అమలు చేయాలి అని ఆదేశించరు. బడిబాట కార్యక్రమంలో భాగంగా చేతుల మీదుగా చిన్నపిల్లలకు అక్షర అభ్యాసం చేయించి పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జయరాం డివిజన్ అధ్యక్షులు గణేష్, లాయక్ , సోషల్ మీడియా కోఆర్డినేటర్ తైలం శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షులు డివిజన్ ఉస్మాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రెడ్డి, ఎల్లయ్య, నయీమ్, గురుమూర్తి నగర్ సొసైటీ నుండి రాణి, హర్షద్, ఓంకార్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, భాస్కర్ చారి, వెంకటేష్, శ్యామ్ సుందర్, సల్మాన్, డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి రాణి, జానకి, భాగ్య, లక్ష్మి రెడ్డి, ఆరిఫ్, అప్సర్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి



**టీ మీడియా, జూన్ 13, వనపర్తి బ్యూరో :** ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని భాగంగా 31 వార్డులో నిర్వహించారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా ఇంటింటికి వెళ్లి అవేర్నెస్ ప్రోగ్రాం చేయడం జరిగింది. సీజనల్ వ్యాధుల పట్ల ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సిబ్బంది ప్రజలకు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు. ఇంటి పరిసరాలలో కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ డబ్బాలు,పాత కుండలు,పనికిరాని వస్తువులను ఉంచుకోరాదని దానిలో వర్షపు నీరు పడి దోమల లార్వా వృద్ధి చెంది డెంగ్యూ,చికెన్ గున్యా, మలేరియా,ఫైలేరియా వంటి వ్యాధులు ప్రభలు తాయన్నారు. దోమ పుట్టుక గురించి,దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి దోమల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ శివారెడ్డి, మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి రాధాకృష్ణ, అంగన్వాడి టీచర్ శ్రీదేవి, హెల్త్ సూపర్వైజర్ జయమ్మ, ఏఎన్ఎం ఉమా, ఆశ కార్యకర్త,మున్సిపల్ జవాన్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

